పరమ కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

## 44. అద్ దుఖాన్ సూరా పరిచయం

ఈ సూరా మక్కాలో అవతరించింది. ఇందులో 59 వాక్యాలు, 3 రుకూలు ఉన్నాయి. మక్కా అవిశ్వాసులను బోధించటానికి, హెచ్చరించటానికి ఈ సూరా ప్రవక్త (స)పై అవతరించబడింది. దీని పీఠికలో ఎన్నో ముఖ్యాంశాలు చర్చకు వచ్చాయి. మీరు ఖుర్‌ఆన్‌ను ముహమ్మద్ (స) రచనగా భావించటం మహా అపరాధం. ఇది ఏ మానవుని రచనా కాదు, ఇది అల్లాహ్ గ్రంథం అనటానికి దానికదే సాక్ష్యం. దాన్ని గుర్తించటంలో కూడా మీరు పొరపాటు పడుతున్నారు. ఇది శుభాలు గల గ్రంథం. మీరు దైవప్రవక్తను, గ్రంథాన్ని ఓడించాలని ప్రయత్నిస్తున్నారు.

ఏ అల్లాహ్‌ను మీరు భూమ్యాకాశాలకు పాలకుడని నమ్ముతున్నారో ఆ అల్లాహ్ అవతరింపజేసిన దైవగ్రంథం ఇది. జీవన్మరణాలు ఆయన అధీనంలోనే ఉన్నాయి. మిమ్మల్ని అన్నివిధాలుగా సంరక్షించటానికే అల్లాహ్ మీ వద్దకు తన గ్రంథాన్ని పంపాడు. అదేవిధంగా ప్రవక్త (స) కాలంలో ఏర్పడిన కరవు గురించి కూడా ఇందులో ప్రస్తావించబడింది. ఉదాహరణగా, ఫిరౌన్, వాడి ప్రజల గురించి పేర్కొనటం జరిగింది. ఆ తరువాత తీర్పు దినాన్ని గురించి ప్రస్తావించటం జరిగింది. ఎందుకంటే వీరు ఏ విధంగానూ నమ్మటానికి సిద్ధం కాలేదు. ఆ తరువాత అల్లాహ్ న్యాయస్థానం గురించి తెలుపబడింది. అక్కడ ఎవరికీ ఎటువంటి అన్యాయమూ జరుగదు.

### 44. అద్ దుఖాన్

**ఆయత్‌లు : 59** **అవతరణ : మక్కాలో**

పరమ కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

(1) హా. మీమ్. (2) స్పష్టమైన ఈ గ్రంథం సాక్షిగా! (3) నిశ్చయంగా మేము దీనిని అత్యంత శుభవంతమైన రాత్రివేళ అవతరింపజేశాము. ఎందుకంటే మేము ప్రజలను హెచ్చరించదలిచాము. (4) ఈ రాత్రే ప్రతి విషయానికీ సంబంధించిన వివేకవంతమైన నిర్ణయం (5) మా ఆజ్ఞానుసారం జారీ అవుతుంది. మేము ఒక ప్రవక్తను (6) నీ ప్రభువు కారుణ్యంగా పంపాలనుకున్నాము. నిశ్చయంగా ఆయన మాత్రమే అన్నీ వినేవాడు, అన్నీ తెలిసినవాడు.

آياتها 59 — ٤٤ سُورَةُ الدُّخَانِ مَكِّيَّةٌ — رُكُوعَاتُهَا 3

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

حٰمٓ ﴿1﴾

وَالْكِتٰبِ الْمُبِيْنِ ﴿2﴾

اِنَّآ اَنْزَلْنٰهُ فِيْ لَيْلَةٍ مُّبٰرَكَةٍ اِنَّا كُنَّا مُنْذِرِيْنَ ﴿3﴾

فِيْهَا يُفْرَقُ كُلُّ اَمْرٍ حَكِيْمٍ ﴿4﴾

اَمْرًا مِّنْ عِنْدِنَا ؕ اِنَّا كُنَّا مُرْسِلِيْنَ ﴿5﴾

رَحْمَةً مِّنْ رَّبِّكَ ؕ اِنَّهٗ هُوَ السَّمِيْعُ الْعَلِيْمُ ﴿6﴾

رَبِّ السَّمٰوٰتِ وَالْاَرْضِ وَمَا بَيْنَهُمَا ۘ اِنْ
كُنْتُمْ مُّوْقِنِيْنَ ﴿7﴾

لَآ اِلٰهَ اِلَّا هُوَ يُحْيٖ وَيُمِيْتُ ؕ رَبُّكُمْ وَرَبُّ
اٰبَآئِكُمُ الْاَوَّلِيْنَ ﴿8﴾

بَلْ هُمْ فِيْ شَكٍّ يَّلْعَبُوْنَ ﴿9﴾

فَارْتَقِبْ يَوْمَ تَاْتِي السَّمَآءُ بِدُخَانٍ مُّبِيْنٍ ۙ﴿10﴾

يَّغْشَى النَّاسَ ؕ هٰذَا عَذَابٌ اَلِيْمٌ ﴿11﴾

رَبَّنَا اكْشِفْ عَنَّا الْعَذَابَ اِنَّا مُؤْمِنُوْنَ ﴿12﴾

اَنّٰى لَهُمُ الذِّكْرٰى وَقَدْ جَآءَهُمْ رَسُوْلٌ مُّبِيْنٌ ۙ﴿13﴾

ثُمَّ تَوَلَّوْا عَنْهُ وَقَالُوْا مُعَلَّمٌ مَّجْنُوْنٌ ۘ﴿14﴾

اِنَّا كَاشِفُوا الْعَذَابِ قَلِيْلًا اِنَّكُمْ عَآئِدُوْنَ ۘ﴿15﴾

يَوْمَ نَبْطِشُ الْبَطْشَةَ الْكُبْرٰى ۚ اِنَّا مُنْتَقِمُوْنَ ﴿16﴾

وَلَقَدْ فَتَنَّا قَبْلَهُمْ قَوْمَ فِرْعَوْنَ وَجَآءَهُمْ
رَسُوْلٌ كَرِيْمٌ ۙ﴿17﴾

اَنْ اَدُّوْٓا اِلَيَّ عِبَادَ اللّٰهِ ؕ اِنِّيْ لَكُمْ رَسُوْلٌ اَمِيْنٌ ۙ﴿18﴾

وَّاَنْ لَّا تَعْلُوْا عَلَى اللّٰهِ ۚ اِنِّيْٓ اٰتِيْكُمْ بِسُلْطٰنٍ
مُّبِيْنٍ ۚ﴿19﴾

(7) మీరు గనుక నమ్మగలిగితే ఆయనే ఆకాశాలకూ భూమికీ ప్రభువు, భూమ్యాకాశాల మధ్య ఉన్న ప్రతి వస్తువునకూ ప్రభువు. అయితే ఈ విషయాన్ని గ్రహించండి. (8) ఆయన తప్ప ఆరాధ్య దైవం ఎవ్వడూ లేడు. ఆయనే జీవితాన్ని ప్రసాదిస్తాడు, ఆయనే మరణాన్నీ ఇస్తాడు. ఆయనే మీ ప్రభువు, గతించిన మీ పూర్వీకుల ప్రభువు. (9) కాని వాస్తవంగా వారికి నమ్మకం లేదు. అయితే వారు అనుమానంతో ఆడుకుంటున్నారు. (10) సరే, స్పష్టమైన పొగను ఆకాశం తీసుకుని వచ్చే దినం కొరకు వేచి ఉండండి. (11) అది ప్రజలను కమ్ముకుంటుంది. ఇదే, వ్యధాభరితమైన శిక్ష.

(12) అప్పుడు వారు ఇలా అంటారు, "ఓ ప్రభూ! ఈ శిక్షను మాపై నుండి తొలగించు. మేము విశ్వసిస్తున్నాము." (13) ఇప్పుడు వారికి హితబోధ ఎలా లాభదాయం అవుతుంది? వారి వద్దకు సాక్షాత్తుగా ఒక ప్రవక్త వచ్చినప్పటికీ, (14) వారు అతన్ని పట్టించుకోలేదు. సరికదా పైగా, 'ఇతను ఒక పిచ్చివాడు, ఇతరుల నుండి నేర్చుకున్నాడు' అని అన్నారు. (15) మేము శిక్షను కొంచెం తొలగిస్తే, మీరు పూర్వం చేస్తూ ఉన్న దానినే మళ్లీ చేస్తారు. (16) మేము గట్టి దెబ్బ కొట్టే ఆ రోజు, మేము మీకు ప్రతీకారం చేసేరోజు అవుతుంది. (17) మేము వారికి పూర్వం, ఫిరౌన్ జాతి వారిని ఇటువంటి పరీక్షకే గురిచేశాము. వారి వద్దకు ఎంతో ఆదరణీయుడైన ఒక ప్రవక్త వచ్చాడు. (18) అతను ఇలా అన్నాడు, "అల్లాహ్ సేవకులను నాకు అప్పగించండి. నేను మీ కొరకు వచ్చిన ఒక నమ్మకస్తుడైన ప్రవక్తను. (19) అల్లాహ్‌కు వ్యతిరేకంగా తిరుగుబాటు చేయకండి. నేను మీ ముందు నా నియామకానికి సంబంధించిన స్పష్టమైన ప్రమాణాన్ని ఉంచు తున్నాను.

وَاِنِّىْ عُذْتُ بِرَبِّىْ وَرَبِّكُمْ اَنْ تَرْجُمُوْنِ ﴿20﴾

وَاِنْ لَّمْ تُؤْمِنُوْا لِىْ فَاعْتَزِلُوْنِ ﴿21﴾

فَدَعَا رَبَّهٗۤ اَنَّ هٰٓؤُلَآءِ قَوْمٌ مُّجْرِمُوْنَ ﴿22﴾

فَاَسْرِ بِعِبَادِىْ لَيْلًا اِنَّكُمْ مُّتَّبَعُوْنَ ﴿23﴾

وَاتْرُكِ الْبَحْرَ رَهْوًا ؕ اِنَّهُمْ جُنْدٌ مُّغْرَقُوْنَ ﴿24﴾

كَمْ تَرَكُوْا مِنْ جَنّٰتٍ وَّعُيُوْنٍ ﴿25﴾

وَّزُرُوْعٍ وَّمَقَامٍ كَرِيْمٍ ﴿26﴾

وَّنَعْمَةٍ كَانُوْا فِيْهَا فٰكِهِيْنَ ﴿27﴾

كَذٰلِكَ ۫ وَاَوْرَثْنٰهَا قَوْمًا اٰخَرِيْنَ ﴿28﴾

فَمَا بَكَتْ عَلَيْهِمُ السَّمَآءُ وَالْاَرْضُ وَمَا كَانُوْا
مُنْظَرِيْنَ ﴿29﴾ 1 ع 29 14

(20) మీరు నా మీద రాళ్ళు రువ్వే యత్నం నుండి నేను మన ప్రభువు యొక్క శరణు పొందాను.

(21) ఒకవేళ మీరు నా మాట నమ్మకపోతే సరే, నా జోలికి మట్టుకు రాకండి." (22) చివరకు అతను, "ఈ ప్రజలు అపరాధులు" అని తన ప్రభువుతో చెప్పుకున్నాడు. (23) ఇలా జవాబు ఇవ్వబడింది, "మంచిది, రాత్రికిరాత్రే నా సేవకులను తీసుకుని బయలుదేరు. మిమ్మల్ని వెంటాడటం జరుగుతుంది. (24) సముద్రాన్ని అది ఉన్న స్థితిలోనే విడిచిపెట్టు. అప్పుడు ఈ సైన్యం అంతా మునిగిపోతుంది." (25) వారు ఎన్ని తోటలను, ఎన్ని నీటి చలమలను, (26) ఎన్ని పొలాలను, ఎన్ని అందమైన భవనాలను వదలివెళ్ళారు! (27) వారు అనుభవిస్తూ ఉన్న విలాసవస్తువులు ఎన్నో వారి వెనుకనే ఉండిపోయాయి! (28) అంతా ఇట్టే అయిపోయింది. మేము ఇతరులను ఈ వస్తువులకు వారసులుగా చేశాము. (29) తరువాత వారి కొరకు ఆకాశమూ విలపించలేదు, భూమి కూడా రోదించలేదు. వారికి గడువు కూడా లభించలేదు.

1 – 29 వాక్యాల వివరణలు

వాక్యాల సంబంధం :

ఈ వాక్యాల్లో ఖుర్ఆన్ గొప్పతనాన్ని ప్రకటించటం జరిగింది. ఈ గ్రంథం ఒక శుభరాత్రిలో అవతరింపజేయబడింది. ఈ రాత్రిలో అందరి జాతకాల నిర్ణయం జరుగుతుంది. ఇది సర్వలోకాలకు ప్రభువైన అల్లాహ్ గ్రంథం. ఏమరుపాటుకు గురైన వారిని హెచ్చరించటం, నిద్రపోతున్నవారిని మేల్కొలపటం, వారిని పరలోకానికి సిద్ధం కమ్మని హితబోధ చేయటమే దీని ఉద్దేశ్యం. అవిశ్వాసులు శిక్షను చూపించమని ఎగతాళి చేసేవారు. శిక్షను చూసి విశ్వసించడంలో లాభం లేదు. శిక్షను చూడక ముందు విశ్వసిస్తేనే లాభం ఉంది అని ఉపదేశించటం జరిగింది.

వాక్యాల వ్యాఖ్యానం :

3 : అంటే మేము ఈ దివ్యమైన గ్రంథాన్ని శుభాల రాత్రి అయిన షబే ఖద్ర్‌లో అవతరింపజేశాము. (అల్ ఖదర్ : 97/1). అదేవిధంగా మరోచోట మేము ఖుర్ఆన్‌ను అవతరింపజేసిన నెల రమజాన్ నెల. (అల్ బఖర 2 : 185). ప్రామాణిక హదీసుల ద్వారా షబె ఖద్ర్ రమజాన్ మాసం చివరి దశకంలో వస్తుంది అని ధృవీకరించడం జరిగింది. ఆ తరువాత మేము ప్రజలను మంచీచెడుల ద్వారా, కష్టనష్టాల ద్వారా పరీక్షించడం జరుగుతుంది. ప్రజలు తప్పకుండా ధార్మిక జ్ఞానాన్ని అభ్యసించాలి అని బోధించబడింది. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

| | |
|---|---|
| (30) ఈ విధంగా మేము ఇస్రాయీల్ సంతతి వారికి అత్యంత అవమానకరమైన శిక్ష నుండి, ఫిరౌన్ నుండి విమోచనం కలిగించాము. (31) అతడు హద్దులు మీరిన వారిలో నిజంగానే అగ్రశ్రేణికి చెందినవాడు. (32) వారి పరిస్థితిని ఎరిగి ఉండి కూడా వారికి ప్రపంచంలోని ఇతర జాతులపై ప్రాధాన్యం ఇచ్చాము. | وَلَقَدْ نَجَّيْنَا بَنِيٓ إِسْرَٰٓءِيلَ مِنَ ٱلْعَذَابِ ٱلْمُهِينِ ﴿30﴾ مِن فِرْعَوْنَ ۚ إِنَّهُۥ كَانَ عَالِيًا مِّنَ ٱلْمُسْرِفِينَ ﴿31﴾ وَلَقَدِ ٱخْتَرْنَٰهُمْ عَلَىٰ عِلْمٍ عَلَى ٱلْعَٰلَمِينَ ﴿32﴾ |

4 : ఈ రాత్రిలో చాలా ముఖ్యమైన తీర్పులు, నిర్ణయాలు తీసుకోబడతాయి. అంటే దివ్య గ్రంథం నుండి దైవదూతలకు ఆదేశించటం జరుగుతుంది. ప్రజల జీవిత ఘట్టాలు అంటే ఆయుష్షు, ఆహారం, చావు మొదలైన వాటిని గురించి నిర్ణయాలు జరుగుతాయి. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

10 : అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ (రజి) ఉల్లేఖనం ప్రకారం : "ప్రవక్త (స)కు వ్యతిరేకంగా ఖురైష్ ప్రజల శత్రుత్వం అవధులు దాటిపోయింది. అప్పుడు ప్రవక్త (స), "ఓ అల్లాహ్! యూసుఫ్ జాతిని ఏడు సంవత్సరాలు కరువుకు గురిచేసి శిక్షించినట్లు వీరిని కూడా శిక్షించి నాకు సహాయం చేయి" అని ప్రార్థించారు. (బుఖారీ, ముస్లిం, అహ్మద్, తిర్మిజీ, నసాయి)

అల్లాహ్ వారిపై ఎటువంటి కరువు అవతరింపజేశాడంటే చివరికి వారు ఎముకలు, చర్మాలు, మృత జంతువులను కూడా తినటానికి సిద్ధమయ్యారు. ఆకలి స్థితిలో ఆకాశం వైపు చూస్తే వారికి పొగలా కనిపించేది. ఈ కరువు తాండవాన్ని భరించలేక ఖురైష్ నాయకులలో ఒకడైన అబూ సుఫియాన్ ప్రవక్త (స)కు ఇలా విన్నవించుకున్నాడు : "ఓ ముహమ్మద్! మీరు విధేయత గురించి, రక్తసంబంధాలను గురించి బోధిస్తారు. మీ జాతి వారు ఆకలిచావులు చస్తున్నారు. దయచేసి ఈ కరువు నుండి కాపాడమని ప్రార్థించండి." ప్రవక్త (స) అల్లాహ్‌ను ప్రార్థించారు. అయితే కరవు కాటకాలు, ఆకలి చావులు తొలగిపోయిన వెంటనే వారి అహంకారం, ధిక్కారం, శత్రుత్వం మరీ అధికం అయ్యాయి. అప్పుడు బద్ర్ మైదానంలో అల్లాహ్ ప్రతీకారం తీర్చుకున్నాడు. (తైసీరుర్రహ్మాన్)

16 : అంటే బద్ర్ యుద్ధం. ఇందులో 70 మంది అవిశ్వాసులు హతమార్చబడ్డారు. మరో 70 మంది పట్టుబడ్డారు. అంతేకాదు, తీర్పుదినం నాడు కూడా వారిని ఇంతకంటే కఠినంగా శిక్షించడం జరుగుతుంది. ఇమామ్ షౌకానీ ప్రకారం ఈ వాక్యం కేవలం బద్ర్ యుద్ధానికే వర్తిస్తుంది. (అహ్సనుల్ బయాన్)

17, 18 : పరీక్షించడం అంటే మేము వారికి ఇహలోక సుఖాల్ని, అనుగ్రహాల్ని ప్రసాదించి వారి వైపునకు మా ప్రవక్తను పంపాము. కాని వారు మా పట్ల కృతజ్ఞతగా వ్యవహరించలేదు. మా ప్రవక్తను విశ్వసించనూలేదు. ఇబాదుల్లాహ్ అంటే ఇక్కడ, మూసా (అ), అతనిజాతి ప్రజలు. ఫిరౌన్ వీరిని బానిసత్వానికి గురిచేశాడు. మూసా (అ) తన జాతివారికి స్వాతంత్ర్యం ప్రసాదించమని పట్టుబట్టారు. (అహ్సనుల్ బయాన్)

21 : ఒకవేళ నన్ను విశ్వసించకపోతే విశ్వసించకండి. కాని నన్ను దౌర్జన్యానికి, హింసకు, హత్యకు గురిచేయకండి. (అహ్సనుల్ బయాన్)

25 - 29 : నశించిన ఫిరౌన్, వాడి ప్రజలు ఎన్నో తోటలు, పొలాలు, అందమైన భవనాలు విడిచివెళ్ళారు. అల్లాహ్ వారిని ఇహలోక సుఖాలకు దూరం చేశాడు. ఇతరులను వాటికి యజమానులుగా చేశాడు. వారి స్థితిపై ఆకాశం ఏడ్వలేదు. భూమి పెడబొబ్బలు పెట్టలేదు. వారిపట్ల కన్నీళ్ళు కార్చేవారెవరూ లేకపోయారు. హసన్ బస్రీ ప్రకారం వారి వినాశనం పట్ల అందరూ హర్షం వ్యక్తం చేశారు.

(33) వారి కొరకు స్పష్టమైన పరీక్షగా సూచనలను వారికి చూపించాము. (34) వారు (మక్కా తిరస్కారులు) ఇలా అంటారు, (35) "మాకు మా మొదటి మరణమే తప్ప తరువాత మరింకేమీ లేదు. దాని తరువాత మేము లేపబడేవారము కానేకాము. (36) నీవు నిజమే పలుకుతున్నట్లయితే, మా తాతముత్తాతలను లేపి తీసుకు రా." (37) ఏమిటి, వారు మేలైనవారా లేక తుబ్బాజాతి వారా, దానికి ముందు వారా? వారు అపరాధులై పోయిన కారణంగానే మేము వారిని నాశనం చేశాము.

(38) ఈ ఆకాశాన్నీ, ఈ భూమినీ, వాటి మధ్య ఉన్న వస్తువులనూ మేము కాలక్షేపం కోసం సృష్టించలేదు సుమా. (39) వాటిని మేము సత్యంతోనే సృష్టించాము. కాని వారిలో అనేకులు ఎరుగరు. (40) వారందరూ లేపబడటానికి నిర్ణయించబడిన సమయం తీర్పుదినమే.

(41) ఆనాడు దగ్గర బంధువు అయినాసరే తన దగ్గర బంధువుకి కూడా ఎంతమాత్రం ఉపయోగ పడడు; ఎవరి నుండీ వారికి ఏ సహాయమూ లభించదు; (42) అల్లాహ్‌యే ఎవరి మీదనయినా కరుణ చూపితే అది వేరే విషయం. (43) నిశ్చయంగా జఖ్ఖూమ్ వృక్షం

(44) పాపాత్ములకు ఆహారం అవుతుంది. (45) అది నూనె మడ్డిలాగా ఉంటుంది. (46) సల సల కాగే నీరు మాదిరిగా అది కడుపులో మసలుతూ ఉంటుంది. (47) అతనిని పట్టుకోండి, నరకం మధ్యకు ఈడ్చుకుంటూ తీసుకువెళ్ళండి. (48) వాడి తల మీద సలసల కాగే నీటి శిక్షను పోర్లించండి.

(49) రుచి చూడు, నీవు గొప్ప బలవంతుడవూ, గౌరవనీయుడవూ అయిన మనిషివి కదా!

وَآتَيْنَاهُم مِّنَ الْآيَاتِ مَا فِيهِ بَلَاءٌ مُّبِينٌ ﴿33﴾
إِنَّ هَٰؤُلَاءِ لَيَقُولُونَ ﴿34﴾
إِنْ هِيَ إِلَّا مَوْتَتُنَا الْأُولَىٰ وَمَا نَحْنُ
بِمُنشَرِينَ ﴿35﴾
فَأْتُوا بِآبَائِنَا إِن كُنتُمْ صَادِقِينَ ﴿36﴾
أَهُمْ خَيْرٌ أَمْ قَوْمُ تُبَّعٍ وَالَّذِينَ مِن قَبْلِهِمْ ۚ
أَهْلَكْنَاهُمْ ۖ إِنَّهُمْ كَانُوا مُجْرِمِينَ ﴿37﴾
وَمَا خَلَقْنَا السَّمَاوَاتِ وَالْأَرْضَ وَمَا بَيْنَهُمَا
لَاعِبِينَ ﴿38﴾
مَا خَلَقْنَاهُمَا إِلَّا بِالْحَقِّ وَلَٰكِنَّ أَكْثَرَهُمْ لَا
يَعْلَمُونَ ﴿39﴾
إِنَّ يَوْمَ الْفَصْلِ مِيقَاتُهُمْ أَجْمَعِينَ ﴿40﴾
يَوْمَ لَا يُغْنِي مَوْلًى عَن مَّوْلًى شَيْئًا وَلَا هُمْ
يُنصَرُونَ ﴿41﴾
إِلَّا مَن رَّحِمَ اللَّهُ ۚ إِنَّهُ هُوَ الْعَزِيزُ الرَّحِيمُ ﴿42﴾ ع 2 13 15
إِنَّ شَجَرَتَ الزَّقُّومِ ﴿43﴾
طَعَامُ الْأَثِيمِ ﴿44﴾
كَالْمُهْلِ يَغْلِي فِي الْبُطُونِ ﴿45﴾
كَغَلْيِ الْحَمِيمِ ﴿46﴾
خُذُوهُ فَاعْتِلُوهُ إِلَىٰ سَوَاءِ الْجَحِيمِ ﴿47﴾
ثُمَّ صُبُّوا فَوْقَ رَأْسِهِ مِنْ عَذَابِ الْحَمِيمِ ﴿48﴾
ذُقْ إِنَّكَ أَنتَ الْعَزِيزُ الْكَرِيمُ ﴿49﴾

إِنَّ هَٰذَا مَا كُنتُم بِهِ تَمْتَرُونَ ﴿50﴾
إِنَّ الْمُتَّقِينَ فِي مَقَامٍ أَمِينٍ ﴿51﴾
فِي جَنَّاتٍ وَعُيُونٍ ﴿52﴾
يَلْبَسُونَ مِن سُندُسٍ وَإِسْتَبْرَقٍ مُّتَقَابِلِينَ ﴿53﴾
كَذَٰلِكَ وَزَوَّجْنَاهُم بِحُورٍ عِينٍ ﴿54﴾
يَدْعُونَ فِيهَا بِكُلِّ فَاكِهَةٍ آمِنِينَ ﴿55﴾
لَا يَذُوقُونَ فِيهَا الْمَوْتَ إِلَّا الْمَوْتَةَ الْأُولَىٰ
وَوَقَاهُمْ عَذَابَ الْجَحِيمِ ﴿56﴾
فَضْلًا مِّن رَّبِّكَ ذَٰلِكَ هُوَ الْفَوْزُ الْعَظِيمُ ﴿57﴾
فَإِنَّمَا يَسَّرْنَاهُ بِلِسَانِكَ لَعَلَّهُمْ يَتَذَكَّرُونَ ﴿58﴾
فَارْتَقِبْ إِنَّهُم مُّرْتَقِبُونَ ﴿59﴾ ع 3 17 16

(50) మీరు ఏ విషయం రాకను గురించి సందేహించేవారో, ఆ విషయం ఇదే. (51) దైవభీతి గలవారు సురక్షితమైన ప్రదేశంలో ఉంటారు. (52) ఉద్యానవనాలలో, సెలయేళ్లలో, (53) సన్నని పట్టువస్త్రాలూ, జరీ పట్టు వస్త్రాలూ ధరించి ఎదురెదురుగా కూర్చుని ఉంటారు. (54) ఇలా ఉంటుంది వారి దర్పం. పసిమిరంగు మేనులూ, అందమైన విశాలమైన కళ్ళుగల స్త్రీలను వారికి ఇచ్చి వివాహం చేస్తాము. (55) అక్కడ వారు రుచికరమైన అన్ని రకాల పదార్థాలనూ నిస్సంకోచంగా అడుగుతారు. (56) అక్కడ వారు మరణాన్ని ఎన్నటికీ రుచిచూడరు. ప్రపంచంలో వచ్చిన మరణమే తుది మరణం. (57) అల్లాహ్ తన కృపతో వారిని నరక శిక్ష నుండి కాపాడుతాడు. ఇదే గొప్ప సాఫల్యం. (58) ప్రవక్తా! వారు హితబోధ పొందటానికి మేము ఈ గ్రంథాన్ని నీ భాషలో సులభతరం చేశాము. (59) ఇక నీవు కూడా నిరీక్షించు. వారు కూడా నిరీక్షిస్తున్నారు.

30 – 59 వాక్యాల వివరణ

వాక్యాల సంబంధం :

ఖురైష్ ప్రజల, విగ్రహారాధకుల తిరస్కారానికి కారణం ఇహలోక మనోకాంక్షలు, పరలోకం పట్ల అపనమ్మకం. ప్రవక్త (స) వారిని పరలోకాన్ని గురించి హెచ్చరించినప్పుడు వారుదాన్ని ఎగతాళిగా లెక్కకట్టేవారు. పరలోకం అనేది అసాధ్యమని, అవాస్తవమని భావించేవారు. మానవుడు చేసిన ప్రతి కర్మకు తగిన ప్రతిఫలం ఉంది. మంచీ చెడూ సమానం కాలేవు. విశ్వాసి – అవిశ్వాసి సమానులు కాలేరు. మానవుల కర్మల ప్రతిఫలం ఇవ్వడానికి పరలోకం తప్పనిసరి. విశ్వసించి సత్కార్యాలు చేసినవారు స్వర్గంలోనికి. తిరస్కరించి దుష్కార్యాలు చేసినవారు నరకంలోనికి ప్రవేశిస్తారు అని పేర్కొనటం జరిగింది.

వాక్యాల వ్యాఖ్యానం :

32 : అల్లాహ్ బనీ ఇస్రాయీల్‌కు వారి కాలంలోని ఇతర జాతులన్నిటిపై ఔన్నత్యాన్ని ప్రసాదించాడు. వారికున్న జ్ఞానం కారణంగా వారే దానికి తగినవారు. అల్లాహ్ ముస్లిములనుద్దేశించి ఇలా ఆదేశించాడు. "ప్రజల కొరకు ఉనికిలోనికి తీసుకురాబడిన మీరే అందరికంటే ఉన్నతమైన సంఘం." (ఆలి ఇమ్రాన్ : 110). దైవానుగ్రహాలను వారికి ప్రసాదించి వారిని పరీక్షించటం జరిగింది. (తైసీరుర్రహ్మాన్)

https://teluguislam.net/quran/

33 : అంటే మూసా (అ)కు ఇవ్వబడిన మహిమలు, ఇవేకాక ఫిరౌన్‌ను, వాడి ప్రజలను ముంచి విముక్తి ప్రసాదించటం, వారికోసం సముద్రంలో మార్గాన్ని ఏర్పాటు చేయటం. మేఘాలను పంపి వారిపై నీడను, మన్–వ–సల్వాలను అవతరింపజేయటం మొదలైనవి. (అహ్సనుల్ బయాన్)

34 – 36 : ప్రళయాన్ని పరలోకాన్ని తిరస్కరించే వారి ధోరణిని ఖండించటం జరిగింది. ఈ ఇహలోక జీవితం తప్ప మరో (పరలోక) జీవితం లేదని వారు భావించేవారు. చనిపోయిన వారిని బ్రతికించి చూపెట్టమని సవాలు చేసేవారు. అయితే ఇహలోక జీవితం అంతం అయినప్పుడు పరలోక జీవితం ప్రారంభం అవుతుంది. అప్పుడు ఈ మంకుపట్టుగల వాళ్ళందరూ నరకానికి ఇంధనం అవుతారు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

38 : మేము ఈ విశ్వాన్ని అల్లాటప్పాగా సృష్టించలేదు. ఉద్దేశ్యపూర్వకంగానే సృష్టించాము. అయితే ఈ విషయం మానవులకు తెలియదు. మేము దేన్నీ అనవసరంగా చేయము. సూరె సాద్ : 38/27లో కూడా దీని గురించి ప్రస్తావించటం జరిగింది. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

43, 44 : తీర్పుదినం నాడు అవిశ్వాసులు తినటానికి రాకాసి జెముడు చెట్టును ఇవ్వడం జరుగుతుంది. ఇది అవిశ్వాసులందరికీ వర్తిస్తుంది. అయితే వీరిలో మక్కా అవిశ్వాసులు ముఖ్యులు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

47 : నరక పాలకులను ఇలా ఆదేశించటం జరుగుతుంది. (అహ్సనుల్ బయాన్)

49 : అంటే, అతను ఇహలోకంలో గౌరవనీయునిగా, నాయకునిగా అధికారాలు చలాయించేవాడు. విశ్వాసులను హీనంగా భావించేవాడు. (అహ్సనుల్ బయాన్)

54 : అంటే, కళ్ళు చెదిరిపోయే అందం వారిది. విశాలమైన నయనాలు. తిర్మిజీలోని ఒక హదీసులో "అమర వీరునికి ప్రత్యేకంగా 72 మంది స్వర్గ కన్యలు లభిస్తారని" ఉంది. (తిర్మిజి) (అహ్సనుల్ బయాన్)

57 : తీర్పుదినం నాడు విశ్వాసులకు అనేక అనుగ్రహాలు లభిస్తాయి. ఏ వ్యక్తీ తన కర్మల కారణంగా స్వర్గంలో ప్రవేశించలేడు. ప్రవక్త (స) ఇలా ప్రవచించారు : "గుర్తుంచుకోండి! ఎవరికీ వారి కర్మలు స్వర్గంలోనికి ప్రవేశింపజేయలేవు." అప్పుడు అనుచరులు ఇలా విన్నవించుకున్నారు, "మిమ్మల్ని కూడానా?'. దానికి ప్రవక్త (స) 'అవును నన్నుకూడా'. అయితే అల్లాహ్ కారుణ్యం నన్ను కప్పుకుంటుంది అని అన్నారు. (సహీహ్ బుఖారీ – హ.నెం. 5241) (తైసీరుర్రహ్మాన్)

59 : అవిశ్వాసుల విషయంలో అల్లాహ్ తీర్పు కోసం వేచి ఉండమని ప్రవక్త (స)ను ఓదార్చటం జరిగింది. మీరెప్పుడు మరణిస్తారా అని వారు వేచి చూస్తున్నారు. దానివల్ల ఆటంకాలు, అంతరాయాలు ఉండవని భావిస్తున్నారు. వ్యాఖ్యాతల ప్రకారం ఈ వాక్యంలో ఆధిక్యం, ప్రాబల్య విజయం విశ్వాసులకే వరిస్తాయని వాగ్దానం చేయబడింది. వాస్తవంగా అలాగే జరిగింది. విశ్వాసులకు విజయం వరించింది. అవిశ్వాసులు అపజయం పాలయ్యారు. (తైసీరుర్రహ్మాన్)